<u>**స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు**</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.19-09-2025** శుక్రవారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 17-09-2025.

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

<u>**ఎ జెం డా**</u>

1/170- ది.25-08-2025 సోమవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/171- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం (IGMC Stadium Complex) నందలి షాపు నెం.26 (ST) & 47 (SC) షాపులను లీజుకు కేటాయించుటకు ది.04-05-2025న దినపత్రిక నందు ప్రకటన జారీ చేసి, ది.15-05-2025న టెండరు-కం-బహిరంగ వేలము నిర్వహించగా, షాపు నెం.26 (ST)నకు 7 మంది & షాపు నెం.47 (SC)నకు 8 మంది టెండర్లు దాఖలు చేసియున్నారు. టెండరు కమిటీ వారి ఆధ్వర్యములో సదరు షాపులకు నిర్వహించిన టెండరు-కం-బహిరంగ వేలములో షాపుల వారీగా టెండరుదారులు బహిరంగ వేలము మరియు సీల్డ్ టెండరు నందు ఆఫర్ చేసిన గుడ్ విల్ తదితర వివరములను ఈ క్రింది తెలిపిన పట్టికలో పేర్కొనడమైనది.

| వ నెం. | షాపు నెం. | టెండరు దారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన గుడ్ విల్ రూ. | సీల్డ్ టెండరు లో ఆఫర్ చేసిన గుడ్ విల్ మొత్తము రూ. | బహిరంగ వేలములో ఆఫర్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD రూ. | నెలసరి అద్దె రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 26 (ST) 132 Sft. | Garika Amruth Kaur, C/o G.Mahesh Babu, Cell No. 9849413584 & 7989035057. | 2,79,162/- | 4,28,924/- | <u>**35,80,000/-**</u> | 69,791/- | 330/- | హెచ్చు టెండరుదారుడు |
| 2 | | Bhukya Syam Prasad Naik, S/o B.Srinivasa Rao, Cell No.9603167308 | 2,79,162/- | 4,50,000/- | <u>**35,70,000/-**</u> | 69,791/- | 330/- | 2వ టెండరుదారుడు |
| 3 | | Garika Durga Prasad, S/o G.Sitha Ramaiah, Cell No.7989035057. | 2,79,162/- | 4,38,924/- | <u>**33,80,000/-**</u> | 69,791/- | 330/- | -- |
| 4 | | Bhukya Shirisha, D/o B.Ravindra, Cell No.8143879191. | 2,79,162/- | 8,00,000/- | <u>**28,20,000/-**</u> | 69,791/- | 330/- | -- |
| 5 | | Bhukya Lalitha Devi, C/o B.Hemla, Cell No.9440428619. | 2,79,162/- | 10,09,999/- | <u>**18,50,000/-**</u> | 69,791/- | 330/- | -- |
| 6 | | Bhukya Surya Prakash, S/o B.Siva Kumar, Cell No.9959403590. | 2,79,162/- | 7,50,000/- | <u>**11,30,000/-**</u> | 69,791/- | 330/- | -- |
| 7 | | Bajatra Nagaraju, S/o Yallappa, Cell No.9989083117. | 2,79,162/- | 5,10,000/- | -- | 69,791/- | 330/- | -- |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 8 | 47 (SC) 288 Sft. | Kanaparthi Kotaiah, S/o K.Gopala Rao, Cell No.8897791861. | 5,58,324/- | 21,99,999/- | **32,00,000/-** | 1,39,581/- | 720/- | హెచ్చు టెండరుదారుడు |
| 9 | | Ittadi Ashok, S/o I.Raju, Cell No.9985650415. | 5,58,324/- | 20,01,999/- | **31,30,000/-** | 1,39,581/- | 720/- | 2వ టెండరుదారుడు |
| 10 | | Marlapudi Mohan Mithra, S/o M.Satyanandam, Cell No.9703551122. | 5,58,324/- | 7,89,999/- | **26,20,000/-** | 1,39,581/- | 720/- | -- |
| 11 | | Nari Swarna Kumar, S/o N.Marku, Cell No.9063092097. | 5,58,324/- | 10,02,000/- | **25,00,000/-** | 1,39,581/- | 720/- | -- |
| 12 | | Tokala Syam Kumar, S/o T.Ananda Rao, Cell No.9885677899. | 5,58,324/- | -- | **11,60,000/-** | 1,39,581/- | 720/- | -- |
| 13 | | Thokala Vijaya Raju, S/o T.Koteswara Rao, Cell No.9912516999. | 5,58,324/- | 3/- | **8,85,000/-** | 1,39,581/- | 720/- | -- |
| 14 | | Bunga Ramesh, S/o B.Veeraswamy, Cell No.7569623238. | 5,58,324/- | 11,50,000/- | -- | 1,39,581/- | 720/- | -- |
| 15 | | Jampana Srinivasa Rao, S/o J.Venkateswara Rao, Cell No.9848728499. | 5,58,324/- | 9,00,009/- | -- | 1,39,581/- | 720/- | -- |

ఇందుపై, బహిరంగ వేలము నందు షాపు నెం.26 (ST)నకు గరిక అమృత్ కౌర్ గారు రూ.35,80,000/-లతో మరియు షాపు నెం.47 (SC)నకు శ్రీ కనపర్తి కోటయ్య గారు రూ.32,00,000/-లతో హెచ్చు టెండరుదారులుగా నిలిచియున్నారు.

IGMC Stadium Complex నందలి షాపు నెం.26 (ST) & 47 (SC)లకు టెండరు-కం-బహిరంగ వేలములో హెచ్చు మొత్తము గుడ్ విల్ ఆఫర్ చేసిన టెండరుదారులు మరియు వారి యొక్క టెండర్లను ఆమోదించిన యెడల, ఈ క్రింది పట్టికలో తెలిపిన విధముగా విజయవాడ నగరపాలక సంస్థకు చెల్లింపులు చేయవలయును.

| వ. నం. | షాపు నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫర్ చేసిన గుడ్ విల్ రూ. | చెల్లించిన EMD రూ. | చెల్లించవలసిన గుడ్ విల్ రూ. | చెల్లించవలసిన GST రూ. | చెల్లించవలసిన సెక్యూరిటీ డిపాజిట్ (6 నెలల అద్దె) రూ. | ఎలక్ట్రిసిటీ డిపాజిట్ ను నగరపాలక సంస్థ, ఇంజనీరింగ్ విభాగమునకు నేరుగా చెల్లించవలయును రూ. |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 26 (ST) | గరిక అమృత్ కౌర్ | 35,80,000/- | 69,791/- | 35,10,209/- | 6,44,400/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 1,980/- (నెల అద్దె రూ.330 X 6) | 15,000/- |
| 2 | 47 (SC) | కనపర్తి కోటయ్య | 32,00,000/- | 1,39,581/- | 30,60,419/- | 5,76,000/- (ఆఫర్ చేసిన గుడ్ విల్ X 18%) | 4,320/- (నెల అద్దె రూ.720 X 6) | 15,000/- |

కావున, IGMC Stadium Complex నందలి షాపు నెం.26 (ST)కు హెచ్చు టెండరుదారురాలైన గరిక అమృత్ కౌర్ గారికి మరియు షాపు నెం.47 (SC)ను హెచ్చు టెండరుదారుడైన శ్రీ కనపర్తి కోటయ్య గారికి నెలసరి అద్దె + అమలులో వున్న GST రేట్లతో కలిపి చెల్లించు పద్ధతిపై మూడు సంవత్సరముల కాలమునకు లీజు కేటాయించు విషయములో నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-102034/2021 – E.No.49786)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.130, తేది.28-07-2025 నందు వాయిదా వేయడమైనది &***

***స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.151, తేది.25-08-2025 నందు వాయిదా వేయడమైనది.)***

3/172- Standing Committee S.C.R.No.269/2023-24, Dt.28-02-2024 వారి ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థ పరిమితుల్లోని వివిధ ప్రదేశాలలో 19 నమ్మ టాయిలెట్ల నిర్వహణ కోసం 11-06-2024 నుండి 10-06-2026 వరకు 2 సంవత్సరాల కాలానికి M/s. సాయి శానిటేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్, అయోధ్య నగర్, విజయవాడకు (LOA) అంగీకార లేఖ జారీ చేయబడినది. ఇందుకు గాను నెలకు రూ.1,63,332/- మరియు రెండు సంవత్సరాలకు రూ.39,19,968/- చెల్లించాలి, 11-06-2024 నుండి నెలవారీ ప్రాతిపదికన VMCకి చెల్లింపు చేయవలెను.

M/s.సాయి శానిటేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారు తమ లేఖ SAI/AP/VIJ/2025/205, Dt.19-03-2025 నందు CMOH వారికి ప్రతిపాదించబడిన 19 నమ్మ టాయిలెట్లు నందు క్రింద తెలిపిన 4 నమ్మ టాయిలెట్లు లేవనియు కావున వాటికి బదులుగా alternate సైట్ లో ఉన్నటువంటి టాయిలెట్ల నిర్వహణ కొరకు ఇవ్వవలసినదిగా లేదా నెల మొత్తము చెల్లించవలసిన అమౌంట్ నందు తగ్గింపు చేయవలసినదిగా కోరియున్నారు.

తదుపరి CMOH గారు తమ U.O నోట్ Rc. F10-122004/2023, Dt. 19-03-2025 తెలిపిన విధముగా 19 నమ్మ టాయిలెట్లకు గాను 15 నమ్మ టాయిలెట్లను మాత్రమే నిర్వహణ చేయుటకు అనుకూలమైనవిగా ఉన్నవి, మిగిలిన 4 నమ్మ టాయిలెట్లు అవి 1) చిట్టి గారి పార్క్ - 47వ డివిజన్, 2) కేశినేని ట్రావెల్స్, సాంబమూర్తి రోడ్ 36వ డివిజన్, 3) అలంకార్ థియేటర్ ఎదురుగా, సాంబమూర్తి రోడ్ - 36వ డివిజన్, 4) స్వర్గపురి రోడ్, భ్రమరాంబపురం-22వ డివిజన్ వద్ద టాయిలెట్లు లేవనియు కావున M/s. సాయి శానిటేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారు representation పై తగు చర్యల కొరకు కోరియున్నారు.

CMOH గారు సదరు కాంట్రాక్టరు M/s. సాయి శానిటేషన్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్, విజయవాడ వారి అభ్యర్ధన మేరకు గాను, 4 నమ్మ టాయిలెట్లకు ప్రత్యామ్నాయంగా క్రింది 4 టాయిలెట్లను ప్రతిపాదించారు వాటి వివరాలు ఈ క్రింది పట్టికలో తెలపబడినవి.

| క్రమ సంఖ్య | వార్డ్ నెంబరు | టాయిలెట్ లొకేషన్ | కాంట్రాక్టు కాల పరిమితి | కాంట్రాక్టు ఏజెన్సీ పేరు |
|---|---|---|---|---|
| 1 | 23 | Besant Road, Governerpet | 03-01-2021 | Aswini Jha |
| 2 | 37 | Near Wholesale Vegetable Market | 27-07-2018 | Dr Ramana Raju |
| 3 | 37 | Head post office back side, Bhavannarayana Street | 03-01-2021 | Aswini Jha |
| 4 | 52 | KBN College, Kothapet | 11-09-2018 | Alok Kumar Singh |

కావున పైన పేర్కొన్న టాయిలెట్స్ కాంట్రాక్ట్ కాలపరిమితి ఇప్పటికే పూర్తి అయినందున నమ్మ టాయిలెట్లు లేని స్థానంలో ప్రత్యామ్నాయంగా పైన పేర్కొన్న 4 టాయిలెట్లను కేటాయించడానికి అనుమతిని కోరుతూ స్థాయి సంఘము వారి ఆమోదము కొరకు సమర్పించడమైనది.
(Rc.SE-122004/2023)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.153, తేది.25-08-2025 నందు వాయిదా వేయడమైనది.)***

4/173- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశము నందలి పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును ఒక సంవత్సర కాలము పాటు ఈ-ప్రొక్యూర్ మెంట్ (e-Procurement) ద్వారా లీజుకు ఇచ్చుటకుగాను ది.01-07-2025 & 08-07-2025న టెండరు నోటీసును దినపత్రిక నందు ప్రచురించటమైనది. సదరు టెండరు నోటీసు ప్రకారము ది.31-07-2025న ఈ-ప్రొక్యూర్ మెంట్ (e-Procurement) పోర్టల్ ను తెరవగా, నలుగురు (4) బిడ్డర్లు టెండర్లు దాఖలు చేయగా, టెండరు నిబంధనల ప్రకారము ఆఫీసు వారు సూచించిన ట్రేడ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, GST డాక్యుమెంట్ మరియు బ్యాంకు ఎకౌంటు మొదటి పేజి మొదలైన పత్రములు సమర్పించియున్నందున నలుగురు బిడ్డర్లు అర్హత పొందియున్నారు. తదుపరి, సదరు బిడ్డర్లు ఈ-ప్రొక్యూర్ మెంట్ (e-Procurement) పోర్టల్ నందు కోట్ చేసిన వివరములు ఈ క్రింది పట్టికలో తెలియజేయడమైనది.

**అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశము (Tender ID No.828323):**

| వ. నెం. | టెండరుదారుని పేరు (సర్వశ్రీ) | ఆఫీసు వారు నిర్ణయించిన కనీస గుడ్ విల్ రూ. | ఈ-ప్రొక్యూర్ మెంట్ (e-rocurement) పోర్టల్ నందు కోట్ చేసిన మొత్తము రూ. | చెల్లించిన EMD మొత్తము రూ. | రిమార్కులు |
|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **6** | **7** |
| 1 | మైలవరపు వీరబాబు, విజయవాడ. | 10,65,812/- | 19,99,555/- | Rs.2,66,500/- through online vide payment ID - 2739672, Dt.31-07-2025 | H1 |
| 2 | వందన, విజయవాడ. | 10,65,812/- | 16,39,999/- | Rs.2,66,500/- through online vide payment ID - 2739683, Dt.31-07-2025 | H2 |
| 3 | M/s.విజయసాయి బుక్ సెంటర్, విజయవాడ. | 10,65,812/- | 15,99,999/- | Rs.2,66,500/- through online vide payment ID - 2739332, Dt.31-07-2025 | H3 |
| 4 | M/s.సుభారోజ్ ఎంటర్ ప్రైజెస్, విజయవాడ. | 10,65,812/- | 15,21,000/- | Rs.2,66,500/- through online vide payment ID - 2738785, Dt.30-07-2025 | H4 |

శ్రీ మైలవరపు వీరబాబు ఈ-ప్రొక్యూర్ మెంట్ నందు రూ.19,99,555/-లు హెచ్చు మొత్తము కోట్ (Quote) చేసియున్నారు. సదరు మొత్తము ఆఫీసు వారిచే నిర్ణయించబడిన అప్ సెట్ మొత్తమునకు రూ.9,33,783/-లు అదనముగా ఉన్నది.

కేంద్ర ప్రభుత్వము వారు నోటిఫికేషన్ నెం.12/2017 Central Tax (Rate) Under GST, Point No.4, Chapter No.99 అనుసరించి పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపు ఇవ్వవచ్చునని అకౌంట్స్ కన్సల్టెంట్ వారు సూచనలు ఇచ్చియున్నారు. సదరు కేంద్ర ప్రభుత్వము వారి నోటిఫికేషన్ ప్రకారం, పార్కింగ్ ఫీజు వసూలుపై GST మినహాయింపును స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2022-2023/187, ది.06-02-2023 నందు ఆమోదించడమైనది.

కావున, అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశమునకు శ్రీ మైలవరపు వీరబాబు గారు ఈ-ప్రొక్యూర్ మెంట్ (e-Procurement) నందు హెచ్చు మొత్తము రూ.19,99,555/-లు ఆఫర్ చేసినందున, GSTని మినహాయించుచూ మరియు సదరు లీజు మొత్తమును 12 సమ నెలవారీ వాయిదాలుగా చెల్లించు పద్ధతిపై, మూడు నెలవారీ వాయిదాల మొత్తము రూ.4,99,890/- (రూ.1,66,630/- X 3 నెలలు)లను సెక్యూరిటీ డిపాజిట్ గా చెల్లించిన తదుపరి అన్సారీ పార్కు పార్కింగ్ ప్రదేశము నందు పార్కింగ్ ఫీజు వసూలు చేయు కాంట్రాక్టును శ్రీ మైలవరపు వీరబాబు గారికి ఒక సంవత్సర కాలము పాటు లీజు కేటాయించు విషయముపై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.N2-107155/2021 – E.No.5633)
***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.162, తేది.25-08-2025 నందు వాయిదా వేయడమైనది.)***

5/174- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 30వ డివిజన్ నందలి గద్దె వెంకటరామయ్య నగర్ నందు మంచి నీటి సరపరా కొరకు రిజర్వాయర్ (వాటర్ ట్యాంక్) మరియు డిస్ట్రిబ్యూషన్ పైపులైన్లు వేయుట జరిగినది. నిర్మాణము పూర్తయిన రిజర్వాయర్ నుండి పైప్ లైన్ల ద్వారా ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా చేయుటకు 220 మీటర్ల ట్రంక్ డిస్ట్రిబ్యూషన్ పైపులైన్లు పూర్తి చేయవలసి ఉన్నది. ఈ పైప్ లైన్లు 400mm మరియు 450mm D.I పైపులతో వేయుటకు అధికారుల ఆదేశం మేరకు ప్రతిపాదనలు చేయడమైనది.

కావున, అధికారుల ఆదేశముల మేరకు 220 మీటర్ల ట్రంక్ పైప్ లైన్లు ఏర్పాటుకు అంచనాలను SOR 2024-25 రేట్ల ఆధారముగా తయారు చేయగా దాని విలువ రూ.49.95 లక్షలు గా వచ్చినది. ఈ వ్యయమును విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టవలసి ఉన్నది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 30వ డివిజన్ నందలి గద్దె వెంకటరామయ్య నగర్ నందు మంచి నీటి సరపరా కొరకు ట్రంక్ లైన్లు వేయుటకు తయారు చేసిన అంచనా వ్యయము రూ.49.95 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు అవసరమగు పరిపాలన అమోదము కొరకు స్థాయి సంఘము వారి ముందు ఉంచటమైనది.
(Rc.E9 – 113844/2025)

6/175- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, తేది.23.01.2023 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయి సంఘము వారి అనుమతి తీసుకొనవలసినదిగా ఆదేశములు ఇచ్చియున్నారు. సదరు ఆదేశముల ప్రకారము మరియు విజయవాడ నగరపాలక సంస్థ ఆడిట్ డిపార్టుమెంటు వారి U.O. నోటు Rc.E.O.A.No.22/2018, తేది.06-10-2023 & 12-07-2024 ద్వారా పైన తెలిపిన నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన పనులకు స్థాయి సంఘము వారి ర్యాటిఫికేషన్ తీసుకోనవలసినదిగా తెలియపరచిన సూచనలను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ పార్క్స్ సెక్షన్ ఇంజనీరింగ్ విభాగము నందు పరిపాలనా అవసరము దృష్ట్యా 2025-26 సంవత్సరంలో (01-07-2025 నుండి 31-07-2025) వరకు రూ.5.00 లక్షల లోపు నామినేషన్ పద్ధతిలో ఆమోదము పొందిన 40 అత్యవసర పనుల వివరములు తయారుచేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ పార్క్స్ సెక్షన్ ఇంజనీరింగ్ విభాగము నందు 01-07-2025 నుండి 31-07-2025 వరకు పరిపాలనా అవసరము దృష్ట్యా నామినేషన్ పద్ధతిపై ఆమోదము పొందిన అత్యవసరమైన 40 పనుల వివరములు ఈ ప్రియాంబులుకు జతపరచి స్థాయి సంఘము వారి ర్యాటిఫికేషన్ ఆమోదము కొరకు ఉంచటమైనది.
(Rc.E3-PD3(Parks)-115032/2025)

7/176- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ నందు ది.22-09-2025 నుండి ది.05-10-2025 వరకు దసరా మహోత్సవాలు పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనార్థమై విచ్చేయుదురు. భక్తులు సౌకర్యార్థము వారికి త్రాగునీరు ఏర్పాటు చేయుటకు గాను విజయవాడ నగరపాలక సంస్థ వారిని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి కోరియున్నారు. కావున పై అధికారుల ఆదేశముల ప్రకారము త్రాగునీరు అందించుటకు పనికి అంచనాలు తయారు చేయడమైనది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|
| 1 | Supply of Drinking Water Bottles for pilgrims on the ocassion of Dasara Festival-2025 to Dr.K.L.Rao Head Water Works Stock Point. | 38.35 |
| | Total = | 38.35 |

కావున పైన తెలిపిన అంచనా మరియు చేసిన పని ఖర్చుకు సంబంధించిన బిల్లులు దసరా మహోత్సవాలు నిమిత్తము చెల్లింపగలవారము అని దేవస్థానము కార్యనిర్వహణాధికారి వారు తెలియజేసియున్నారు.

కావున, అంచనా విలువ రూ.38.35 లక్షలు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి నుండి వచ్చిన నిధుల నుండి ఖర్చు చేయుటకు, గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదానికి లోబడి, గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతి కోరడమైనది.
(Rc.E6-115605/2025)

8/177- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ నందు ది.22-09-2025 నుండి ది.05-10-2025 వరకు దసరా మహోత్సవాలు పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనార్థమై విచ్చేయుదురు. భక్తులు సౌకర్యార్థము వారికి త్రాగునీరు ఏర్పాటు చేయుటకు గాను విజయవాడ నగరపాలక సంస్థ వారిని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారల దేవస్థానం ఇంద్రకీలాద్రి కోరియున్నారు. కావున పై అధికారుల ఆదేశముల ప్రకారము త్రాగునీరు అందించుటకు పనికి అంచనాలు తయారు చేయడమైనది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|
| 1 | Engaging of Tractors and trucks along with Labour for Distribution of Drinking Water Bottles and pouches from stock point to distribution points in the view of Dasara Festival-2025, Circle-I area. | 39.61 |
| | Total = | 39.61 |

కావున పైన తెలిపిన అంచనా మరియు సంబంధిత పనుల ఖర్చుకు సంబంధించిన బిల్లులు దసరా మహోత్సవాలు నిమిత్తము చెల్లింపబడతాయని దేవస్థాన కార్యనిర్వహణాధికారి వారు తెలియజేసియున్నారు.

కావున, అంచనా వ్యయం రూ.39.61 లక్షలను శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, ఇంద్రకీలాద్రి నుండి విడుదలైన నిధుల నుండి ఖర్చు చేయుటకు, గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదానికి లోబడి, గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతి కోరడమైనది.
(Rc.E6-115595/2025)

9/178- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ నందు ది.22-09-2025 నుండి ది.05-10-2025 వరకు దసరా మహోత్సవాలు పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనార్థమై విచ్చేయుదురు. భక్తులు సౌకర్యార్థము వారికి త్రాగునీరు ఏర్పాటు చేయుటకు గాను విజయవాడ నగరపాలక సంస్థ వారిని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి

వారల దేవస్థానం ఇంద్రకీలాద్రి కోరియున్నారు. కావున పై అధికారుల ఆదేశముల ప్రకారము త్రాగునీరు అందించుటకు పనికి అంచనాలు తయారు చేయడమైనది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|
| 1 | Engaging of Labour for Distribution of Drinking Water Bottles and pouches to Pilgrims at Distribtion points in the view of Dasara Festival-2025, Circle-I area. | 35.20 |
| | Total = | 35.20 |

కావున పై వివరించిన అంచనా మరియు సంబంధిత పనుల ఖర్చుకు సంబంధించిన బిల్లులు దసరా మహోత్సవాలు నిమిత్తము చెల్లింపబడతాయని దేవస్థాన కార్యనిర్వహణాధికారి వారు తెలియజేసియున్నారు.

కావున, అంచనా వ్యయం రూ.35.20 లక్షలను శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, ఇంద్రకీలాద్రి నుండి విడుదలైన నిధుల నుండి ఖర్చు చేయుటకు, గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదానికి లోబడి, గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతి కోరడమైనది.
(Rc.E6-115593/2025)

10/179- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ నందు ది.22-09-2025 నుండి ది.05-10-2025 వరకు దసరా మహోత్సవాలు పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనార్థమై విచ్చేయుదురు. భక్తులు సౌకర్యార్థము వారికి త్రాగునీరు ఏర్పాటు చేయుటకు గాను విజయవాడ నగరపాలక సంస్థ వారిని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి కోరియున్నారు. కావున పై అధికారుల ఆదేశముల ప్రకారము త్రాగునీరు అందించుటకు పనికి అంచనాలు తయారు చేయడమైనది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|
| 1 | Supply of Drinking Water Bottles for piligrims on the ocassion of Dasara Festival-2025 to Ghat Road stock point. | 35.40 |
| | Total = | 35.40 |

కావున పై తెలిపిన అంచనా మరియు చేసిన పని ఖర్చుకు సంబంధించిన బిల్లులు దసరా మహోత్సవాలు నిమిత్తము చెల్లింపగలవారము అని దేవస్థాన కార్యనిర్వహణాధికారి వారు తెలియజేసియున్నారు.

కావున, అంచనా వ్యయం రూ.35.40 లక్షలను శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, ఇంద్రకీలాద్రి నుండి వచ్చిన నిధుల నుండి ఖర్చు చేయుటకు, గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదానికి లోబడి, గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతి కోరడమైనది.
(Rc.E6-115599/2025)

11/180- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ నందు ది.22-09-2025 నుండి ది.05-10-2025 వరకు దసరా మహోత్సవాలు పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనార్థమై విచ్చేయుదురు. భక్తులు సౌకర్యార్థము వారికి త్రాగునీరు ఏర్పాటు చేయుటకు గాను విజయవాడ నగరపాలక సంస్థ వారిని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి కోరియున్నారు. కావున పై అధికారుల ఆదేశముల ప్రకారము త్రాగునీరు అందించుటకు పనికి అంచనాలు తయారు చేయడమైనది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|
| 1 | Supply of Drinking water packets for pilgrims on the ocassion of Dasara Festival-2025 to stock points. | 39.65 |
| | Total = | 39.65 |

కావున పై తెలిపిన అంచనా మరియు చేసిన పని ఖర్చుకు సంబంధించిన బిల్లులు దసరా మహోత్సవాలు నిమిత్తము చెల్లింపగలవారము అని దేవస్థాన కార్యనిర్వహణాధికారి వారు తెలియజేసియున్నారు.

కావున, అంచనా విలువ రూ.39.65 లక్షలు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, ఇంద్రకీలాద్రి నుండి వచ్చిన నిధుల నుండి ఖర్చు చేయుటకు, గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు లోబడి, గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతి కోరడమైనది.
(Rc.E6-115596/2025)

12/181- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ నందు ది.22-09-2025 నుండి ది.05-10-2025 వరకు దసరా మహోత్సవాలు పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనార్థమై విచ్చేయుదురు. భక్తులు సౌకర్యార్థము వారికి త్రాగునీరు ఏర్పాటు చేయుటకు గాను విజయవాడ నగరపాలక సంస్థ వారిని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి కోరియున్నారు. కావున పై అధికారుల ఆదేశముల ప్రకారము త్రాగునీరు అందించుటకు పనికి అంచనాలు తయారు చేయడమైనది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|
| 1 | Supply of Drinking water Bottles for pilgrims on the ocassion of Dasara Festival-2025 to Mana Amaravathi Stock Point. | 38.35 |
| | Total = | 38.35 |

కావున పై తెలిపిన అంచనా మరియు చేసిన పని ఖర్చుకు సంబంధించిన బిల్లులు దసరా మహోత్సవాలు నిమిత్తము చెల్లింపగలవారము అని దేవస్థాన కార్యనిర్వహణాధికారి వారు తెలియజేసియున్నారు.

కావున, అంచనా విలువ రూ.38.35 లక్షలు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, ఇంద్రకీలాద్రి నుండి విడుదలైన నిధుల నుండి ఖర్చు చేయుటకు, గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు లోబడి, గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతి కోరడమైనది.
(Rc.E6-115603/2025)

13/182- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి విజయవాడ నందు ది.22-09-2025 నుండి ది.05-10-2025 వరకు దసరా మహోత్సవాలు పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారి దర్శనార్థమై విచ్చేయుదురు. భక్తులు సౌకర్యార్థము వారికి త్రాగునీరు ఏర్పాటు చేయుటకు గాను విజయవాడ నగరపాలక సంస్థ వారిని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి కోరియున్నారు. కావున పై అధికారుల ఆదేశముల ప్రకారము త్రాగునీరు అందించుటకు పనికి అంచనాలు తయారు చేయడమైనది.

| Sl.No. | Name of the work | Estimate Amount Rs. in Lakhs. |
|---|---|---|
| 1 | Supply of Drinking water Bottles for pilgrims on the ocassion of Dasara Festival-2025 to Circle-I Office Stock Point. | 35.40 |
| | Total = | 35.40 |

కావున పై తెలిపిన అంచనా మరియు చేసిన పని ఖర్చుకు సంబంధించిన బిల్లులు దసరా మహోత్సవాలు నిమిత్తము చెల్లింపగలవారము అని దేవస్థాన కార్యనిర్వహణాధికారి వారు తెలియజేసియున్నారు.

కావున, అంచనా విలువ రూ.35.40 లక్షలు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం, ఇంద్రకీలాద్రి నుండి వచ్చిన నిధుల నుండి ఖర్చు చేయుటకు, గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు లోబడి, గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతి కోరడమైనది.
(Rc.E6-115602/2025)

14/183- శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడ నందు 22.09.2025 నుండి 05.10.2025 వరకు దసరా మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ మహోత్సవాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు అమ్మవారి దర్శనార్థం విచ్చేయునట్లు అంచనా. భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయుటకై షామియానా (canopy), కుర్చీలు, బల్లలు, కార్పెట్ మరియు ఇతర అవసరమైన వస్తువులను అద్దె (hire basis) విధానంలో సమకూర్చుట అవసరమని భావించబడింది. పై ఏర్పాట్లు భక్తులకు త్రాగునీటి పంపిణీని సులభతరం చేయడమే కాకుండా, ఎండలో ఇబ్బందులు లేకుండా వారికి సౌకర్యవంతమైన, క్రమబద్ధమైన సేవలను అందించుటకు తోడ్పడును. ఈ నేపథ్యంలో, పై అధికారుల ఆదేశముల ప్రకారం త్రాగునీటి సరఫరా మరియు అవసరమైన తాత్కాలిక ఏర్పాట్ల కొరకు అంచనాలు సిద్ధం చేయడమైనది.

| S.No. | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | Arrangements of Shamiyana (canopy), chairs, tables, carpet, and other required items on hire basis for water distribution points at various locations (Reach – 1) in view of the Dussera Festival–2025 in Circle–1 area. | 37.67 |
| | Total | 37.67 |

కావున, పై వివరించిన అంచనా మరియు సంబంధిత పనుల ఖర్చుకు సంబంధించిన బిల్లులు దసరా మహోత్సవాల నిమిత్తం చెల్లింపబడతాయని దేవస్థాన కార్యనిర్వహణాధికారి వారు తెలియజేసియున్నారు.

కావున, అంచనా వ్యయం రూ.37.67 లక్షలను శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివారి దేవస్థానం, ఇంద్రకీలాద్రి నుండి విడుదలైన నిధుల నుండి ఖర్చు చేయుటకు, గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదానికి లోబడి, గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతి కోరడమైనది.
(Rc.E6-115589/2025)

15/184- శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడ నందు 22.09.2025 నుండి 05.10.2025 వరకు దసరా మహోత్సవాలు ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ మహోత్సవాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు అమ్మవారి దర్శనార్థం విచ్చేయునట్లు అంచనా. భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయుటకై షామియానా (canopy), కుర్చీలు, బల్లలు, కార్పెట్ మరియు ఇతర అవసరమైన వస్తువులను అద్దె (hire basis) విధానంలో సమకూర్చుట అవసరమని భావించబడింది. పై ఏర్పాట్లు భక్తులకు త్రాగునీటి పంపిణీని సులభతరం చేయడమే కాకుండా, ఎండలో ఇబ్బందులు లేకుండా వారికి సౌకర్యవంతమైన, క్రమబద్ధమైన సేవలను అందించుటకు తోడ్పడును. ఈ నేపథ్యంలో, పై అధికారుల ఆదేశముల ప్రకారం త్రాగునీటి సరఫరా మరియు అవసరమైన తాత్కాలిక ఏర్పాట్ల కొరకు అంచనాలు సిద్ధం చేయడమైనది.

| S.No. | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | Arrangements of Shamiyana (canopy), chairs, tables, carpet, and other required items on hire basis for water distribution points at various locations (Reach – 2) in view of the Dussera Festival–2025 in Circle–1 area. | 25.12 |
| | Total | 25.12 |

కావున, పై వివరించిన అంచనా మరియు సంబంధిత పనుల ఖర్చుకు సంబంధించిన బిల్లులు దసరా మహోత్సవాల నిమిత్తం చెల్లింపబడతాయని దేవస్థాన కార్యనిర్వహణాధికారి వారు తెలియజేసియున్నారు.

కావున, అంచనా వ్యయం రూ.25.12 లక్షలను శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివారి దేవస్థానం, ఇంద్రకీలాద్రి నుండి విడుదలైన నిధుల నుండి ఖర్చు చేయుటకు, గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదానికి లోబడి, గౌరవ మేయర్ గారి ముందస్తు అనుమతి కోరడమైనది.
(Rc.E6-115591/2025)

16/185- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలో 41వ డివిజన్ నందు గల దర్గ ఏరియా లో 33 ft మరియు 60 ft రోడ్డు నందు UGD పైపు లైన్లు లేకపోవుట వలన అక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుచున్నారు. ఇందుకు గాను 41వ డివిజన్ కార్పొరేటర్ UGD పైపు లైన్లు వేయవలసినదిగా కోరియున్నారు.

కావున పై తెలిపిన UGD పైపు లైన్లకు అంచనాలను తయారు చేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చేపట్టుటకు ప్రతిపాదనలను స్థాయీ సంఘం వారి ఆమోదం కొరకు ఉంచటమైనది.

| S.No. | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | డివిజన్ – 41, దర్గా ప్రాంతం లోని 33 ft మరియు 60 ft రోడ్లపై UGD పైపు లైన్ల ఏర్పాటుకు. | 41.36 |
| | Total | 41.36 |

పైన తెలిపిన అంచనాను ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియంబులును స్థాయీ సంఘం వారి ముందు ఉంచటమైనది.
(Rc.E6-113894/2025)

17/186- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 57వ డివిజన్ నందు శ్రీకృష్ణ నగర్, CVR ఫ్లై ఓవర్ క్రింద ఉన్న ఎక్స్టెన్షన్ ఏరియా నందు ఇటీవల చిన్న స్థాయి పరిశ్రమలు అభివృద్ధి అవుతున్నందున సదరు పరిశ్రమలకు సంబంధించిన వారు సదరు శ్రీకృష్ణ నగర్ ఎక్స్టెన్షన్ ఏరియా అవుట వలన సదరు ప్రాంతంలో రోడ్లు లేక వాహనములు తిరుగుటకు చాలా ఇబ్బందికరముగా ఉన్నదని స్థానిక ప్రజలు సదరు రోడ్లను BT రోడ్లుగా అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకొనవలసినదిగా కోరియున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద తెలిపిన పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.49.94 లక్షలకు ఖర్చు అంచనా వేయబడింది.

| S.No. | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | Providing BT Road with Hot mix process to Srikrishna nagar main road and Internal cross roads at CVR Flyover down area in 57th division. | 49.94 |

పైన తెలుపబడిన పనిని VMC సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.
(Rc.No.E11-105032/2025)

18/187- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 57వ డివిజన్ నందు శ్రీకృష్ణ నగర్, CVR ఫ్లై ఓవర్ క్రింద ఉన్న ఎక్స్టెన్షన్ ఏరియా నందు ఇటీవల చిన్న స్థాయి పరిశ్రమలు అభివృద్ధి అవుతున్నందున సదరు పరిశ్రమలకు సంబంధించిన వారు సదరు శ్రీకృష్ణ నగర్ ఎక్స్టెన్షన్ ఏరియా అవుట వలన సదరు ప్రాంతంలో Drains లేక చాలా ఇబ్బందికరముగా ఉన్నదని స్థానిక ప్రజలు సదరు రోడ్లలో CC Drains గా అభివృద్ధి చేయుటకు వెంటనే చర్యలు తీసుకొనవలసినదిగా కోరియున్నారు.

సదరు పనిని చేపట్టవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఈ క్రింద పనికి గాను 2024-25 SSR ను అనుసరించి రూ.49.84 లక్షలకు ఖర్చు అంచనా వేయబడింది.

| S.No. | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | Construction of CC Drain to Srikrishna Nagar main road and Internal cross roads at CVR Flyover down area in 57th Division. | 49.84 |

పైన తెలుపబడిన పనిని VMC సాధారణ నిధుల నుండి చేపట్టుటకు పరిపాలన మంజూరు కొరకు స్టాండింగ్ కమిటీ వారి ముందుంచడమైనది.
(Rc.No.E11-116510/2025)

19/188- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్కులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయీ సంఘము వారి ర్యాటిఫికేషన్ తీసుకొనవలసినదిగా తెలియచేసియున్నారు గవర్నమెంట్ వారి ఉత్తర్వులను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్ -2 ఇంజనీరింగ్ విభాగము నందు 2024-25 ఆర్ధిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరుల ప్రకారం 06.08.2025 వరకు పరిపాలనా ఆమొదము పొందిన రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిపై మరియు ఇతర పనులు పూర్తికాబడుటకు, వివిధ గవర్నమెంట్ ప్రోగ్రాములకు, నిర్వహణ చేపట్టబడిన అత్యవసరమైన 189 పనుల వివరములు తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-2 ఇంజనీరింగ్ విభాగము నందు 2025-26 ఆర్ధిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరుల ప్రకారం పరిపాలనా ఆమోదము పొంది నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసరమైన 189 పనుల వివరములు జతపరచి స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.
(ఆర్.సి.E11-113022/2025)

20/189- విజయవాడ నగరపాలక సంస్థ పరిధి లోని అజిత్ సింగ్ నగర్ నందు గల మాకినేని బసవ పున్నయ్య స్టేడియము లోని బ్యాడ్మింటన్ కోర్టును ఆధునీకరించి, అధునాతన పరికరములను ఏర్పాటు చేసి నగర క్రీడాకారులకు అందుబాటులోనికి తీసుకురావటం జరిగినది. నగర పాలక సంస్థ ఆదాయ వనరుల సమీకరణ మరియు బ్యాడ్మింటన్ కోర్టు సక్రమ నిర్వహణ చేయుటకు సదరు బ్యాడ్మింటన్ రుసుములను నిర్ధారించవలసియున్నది. మాకినేని బసవ పున్నయ్య స్టేడియము నందు 2013వ సంవత్సరము నుండి దిగువ తెలుపబడిన రుసుములు వసూలు చేయుట జరుగుచున్నది.

| ప్రస్తుత రుసుము | | | | ప్రతిపాదిత రుసుము | | | |
|---|---|---|---|---|---|---|---|
| పెద్దలకు | | విద్యార్థులకు | | పెద్దలకు | | విద్యార్థులకు | |
| సభ్యత్వ రుసుము | నెల వారి రుసుము | సభ్యత్వ రుసుము | నెల వారి రుసుము | సభ్యత్వ రుసుము | నెల వారి రుసుము | సభ్యత్వ రుసుము | నెల వారి రుసుము |
| 500/- | 400/- | 500/- | 400/- | 1,000/- | 500/- | 700/- | 400/- |

కావున పై పేర్కొన్న విధముగా మాకినేని బసవ పున్నయ్య స్టేడియము సభ్యత్వ రుసుములు మరియు నెల వారీ రుసుములను నిర్ణయించుటకు కోరుచున్న ఆఫీసు వారి సూచనను స్థాయి సంఘం వారి ముందుంచటమైనది.
(ఆర్‌సి. స్పోర్ట్స్ -116809/2024)

21/190- విజయవాడ నగరపాలక సంస్థ స్పోర్ట్స్ విభాగమునకు సంబంధించి, తేది.28-08-2024 నాటి నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశము నందు తీర్మానపు సంఖ్య CR. No.MC/2024-2025/129 ద్వారా స్టేడియముల యందు నగరపాలక సంస్థ వారి ద్వారా మాత్రమే శిక్షణ ఇవ్వవలసినదిగా తీర్మానించుట జరిగియున్నది. ప్రస్తుతము చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియము యందు యోగా హాలు మరియు లాన్ టెన్నిస్ సదుపాయములు కలవు. దండమూడి రాజగోపాల రావు ఇండోర్ స్టేడియము, రాజీవ్ గాంధీ పార్క్, జి. వి. ఎస్. శాస్త్రి పార్క్ మరియు రోజ్ గార్డెన్ పార్క్ ల నందు స్కేటింగ్ మరియు మాకినేని బసవ పున్నయ్య స్టేడియము, పగోడా పార్క్ నందు మరియు కేదారేశ్వర పేట నందు క్రికెట్ నెట్స్ సదుపాయములు కలవు.

విజయవాడ నగర పాలక సంస్థ స్పోర్ట్స్ విభాగము నందు ఎటువంటి శిక్షణ కలిగిన సిబ్బంది లేకపోవుటచే యువతకు మరియు విద్యార్ధులకు పై క్రీడాంశముల యందు శిక్షణ ఇచ్చు నిమిత్తము (1) ఒక యోగా కోచ్ (1) లాన్ టెన్నిస్ కోచ్, (4) స్కేటింగ్ ట్రైనర్ లు మరియు (3) క్రికెట్ కోచ్ లను నియామకము చేయవలసి యున్నది. కావున విజయవాడ నగరపాలక సంస్థ క్రీడాప్రాంగణముల యందు శిక్షణ ఇచ్చుటకు గాను నెలకు రూ.18,000/- గౌరవ వేతనముపై కోచ్ లను నియమించుటకు గాను ఆఫీసు వారి సూచనను స్థాయి సంఘము వారి ముందుంచటమైనది.
(ఆర్సి. స్పోర్ట్స్-131379/2024)

22/191- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 ఏరియాలోని ఈ క్రింది తెలిపిన కాంప్లెక్స్ ల నందలి షాపుల 3 సంవత్సరముల లీజుకాలము పూర్తి అయినందున మరియు సదరు షాపుల యొక్క లీజుకాలము 25 సంవత్సరములు లోపు వున్నందున, సదరు కాంప్లెక్స్ ల నందలి ఈ క్రింది తెలిపిన షాపుల లీజులు రెన్యూవల్ చేయవలసియున్నది.

ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, మూడు సంవత్సరముల లీజు కాలపరిమితి నిండిన షాపులకు లీజుదారులు సమీపంలో ఉన్న షాపుల మునుపటి అద్దె లేదా ప్రస్తుత మార్కెట్ విలువ కంటే 33 1/3% ఎక్కువ మొత్తంలో లీజును పునరుద్ధరించడానికి అంగీకరిస్తే, ఏది ఎక్కువ అయితే దానిని అద్దెగా నిర్ణయించవలసినదిగా తెలియజేసియున్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ పేరు మరియు రెన్యూవల్ చేయవలసిన షాపుల నంబర్లు ఈ దిగువ పట్టికలో తెలియజేయడమైనది.

| వ. సంఖ్య | కాంప్లెక్స్ నంబరు | కాంప్లెక్స్ పేరు | లీజు రెన్యూవల్ చేయవలసిన షాపు నంబర్లు | లీజు రెన్యూవల్ చేయవలసిన మొత్తము షాపుల సంఖ్య |
|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** |
| 1 | 54 | హోల్ సేల్ ఫ్లవర్ మార్కెట్ | 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 18, 19, 20, 21, 22, 23, 24, 25, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 36, 37, 38, 39, 41, 42, 43, 44, 45, 46, 47, 48, 49, 50, 51, 52, 53, 54, 55, 56, 57, 58, 59, 60, 61, 62, 63, 64, 65, 66, 67, 68, 69, 70, 71, 72, 73, 74, 75, 76, 77, 78, 79, 80 & 81 | 78<br>(2 Spells) |
| 2 | 75 | జక్కంపూడి కమర్షియల్ కాంప్లెక్స్ | 3, 4, 7, 8 & 16 | 5 |

కావున, ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, పై పట్టికలో పేర్కొనబడిన షాపుల యొక్క లీజు ప్రారంభ తేది, ప్రస్తుతపు అద్దె, సదరు అద్దెపై 33 1/3% పెంపుదల చేయగా వచ్చు మొత్తము మరియు ఆయా కాంప్లెక్స్ ల సమీపములో ప్రస్తుతము కొనసాగుచున్న అద్దె రెండింటిలో ఏది ఎక్కువ అయితే ఆ మొత్తము పెంచుటకు ప్రతిపాదించిన వివరములతో కూడిన జాబితాను యిందుతో జతపరచుచూ, ఆయా షాపులకు ఎదురుగా ప్రతిపాదించిన కాలములకు లీజు పొడిగించు విషయమై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N1-114748/2025 – E.No.100105)

23/192- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-3 ఏరియాలోని ఈ క్రింది తెలిపిన కాంప్లెక్స్ ల నందలి షాపుల 3 సంవత్సరముల లీజుకాలము పూర్తి అయినందున మరియు సదరు షాపుల యొక్క లీజుకాలము 25 సంవత్సరములు లోపు వున్నందున, సదరు కాంప్లెక్స్ ల నందలి ఈ క్రింది తెలిపిన షాపుల లీజులు రెన్యూవల్ చేయవలసియున్నది.

ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, మూడు సంవత్సరముల లీజు కాలపరిమితి నిండిన షాపులకు లీజుదారులు సమీపంలో ఉన్న షాపుల మునుపటి అద్దె లేదా ప్రస్తుత మార్కెట్ విలువ కంటే 33 1/3% ఎక్కువ మొత్తంలో లీజును పునరుద్ధరించడానికి అంగీకరిస్తే, ఏది ఎక్కువ అయితే దానిని అద్దెగా నిర్ణయించవలసినదిగా తెలియజేసియున్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ పేరు మరియు రెన్యూవల్ చేయవలసిన షాపుల నంబర్లు ఈ దిగువ పట్టికలో తెలియజేయడమైనది.

| వ. సంఖ్య | కాంప్లెక్స్ నంబరు | కాంప్లెక్స్ పేరు | లీజు రెన్యూవల్ చేయవలసిన షాపు నంబర్లు | లీజు రెన్యూవల్ చేయవలసిన మొత్తము షాపుల సంఖ్య |
|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** |
| 1 | 38 | బ్రహ్మానందరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ | 1, 2, 3, 8, 10, 12, 16, 17, 20, 21, 22, 23, 24, 33, 34, 38, 39 & 42 | 18 (2 Spells) |
| 2 | 39 | దుర్గాపేట వెజిటబుల్ మార్కెట్ కాంప్లెక్స్ | 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15 & 16 | 16 (2 Spells) |
| 3 | 42 | ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియం షాపింగ్ కాంప్లెక్స్ | D1, D2, D3, D4, D5, D6, D7, D8, D9 & D10 | 10 (2 Spells) |
| 4 | 44 | VMC కమర్షియల్ కాంప్లెక్స్, సాయిబాబా టెంపుల్ రోడ్, పటమట | 9 | 1 |
| 5 | 45 | బొబ్బా వెంకటేశ్వరరావు (B.V.R) షాపింగ్ కాంప్లెక్స్ | 1, 3 & 5 | 3 (2 Spells) |
| 6 | 46 | A.I.R. కాలనీ షాపింగ్ కాంప్లెక్స్ | 3 & 4 | 2 (2 Spells) |
| 7 | 48 | IGMC Stadium సమీపమున గల డ్వాక్రా షాపు | 1 | 1 |
| 8 | 65 | దుర్గాపేట చేపల మార్కెట్ | 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 18, 19, 20, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 35, 36, 37, 38, 39, 40, 41, 42, 43, C1, C2, C3, C4, C5, C6, C7, C8, C9 & C10 | 53 (2 Spells) |

కావున, ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.120, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు, ది.31-03-2011 ప్రకారము, పై పట్టికలో పేర్కొనబడిన షాపుల యొక్క లీజు ప్రారంభ తేది, ప్రస్తుతపు అద్దె, సదరు అద్దెపై 33 1/3% పెంపుదల చేయగా వచ్చు మొత్తము మరియు ఆయా కాంప్లెక్స్ ల సమీపములో ప్రస్తుతము కొనసాగుచున్న అద్దె రెండింటిలో ఏది ఎక్కువ అయితే ఆ మొత్తము పెంచుటకు ప్రతిపాదించిన వివరములతో కూడిన జాబితాను యిందుతో జతపరచుచూ, ఆయా షాపులకు ఎదురుగా ప్రతిపాదించిన కాలములకు లీజు పొడిగించు విషయమై నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N5-110030/2020 – E.No.100082)

24/193- విజయవాడ నగరపాలక సంస్థ సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-08-2025 నుండి ది.31-08-2025వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, ఫ్లోర్ లీడర్ గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

1/194

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ కె.ప్రభుదాస్,
సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**ఆర్ సి. ఎమ్3-108634/2021, తేది: 21-10-2025**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.19-09-2025 శుక్రవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,
21/10/25
సెక్రటరీ i/c.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
" కమీషనరు గారి టేబుల్ నకు.

21/10/25
21.10.25

**ది.19-09-2025న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1 / 170 | ధృవీకరించడమైనది. |
| 2 / 171 | షాపు నెం.26 కి సంబంధించిన టెండరు రద్దు చేయుటకు తీర్మానించి మరియు షాపు నెం.47 కి సంబంధించి హెచ్చు టెండరుదారుడు నోటీసు అందిన 15 రోజుల లోపు గుడ్ విల్ అమౌంట్ చెల్లించవలెను. అట్లు చెల్లించనిచో టెండరు రద్దు చేయుటకు తీర్మానించడమైనది. |
| 3 / 172 | నమ్మా టాయిలెట్స్ లేని స్థానములో ప్రత్యామ్నాయముగా 4 టాయిలెట్లు లీజు పీరియడ్ పూర్తి అగు వరకు అనగా ది.10-06-2026 వరకు కేటాయించుటకు తీర్మానించడమైనది. |
| 4 / 173 | ఆమోదించడమైనది. |
| 5 / 174 | ఆమోదించడమైనది. |
| 6 / 175 | ర్యాటిఫై చేయడమైనది. |
| 7 / 176 | గౌరవ మేయరు గారి నుండి తీసుకున్న ముందస్తు అనుమతికి లోబడి తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుచూ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నుండి నిధులు విడుదల అయిన తరువాత మాత్రమే కాంట్రాక్టరుకు చెల్లింపులు చేయుటకు తీర్మానించడమైనది. |
| 8 / 177 | గౌరవ మేయరు గారి నుండి తీసుకున్న ముందస్తు అనుమతికి లోబడి తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుచూ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నుండి నిధులు విడుదల అయిన తరువాత మాత్రమే కాంట్రాక్టరుకు చెల్లింపులు చేయుటకు తీర్మానించడమైనది. |
| 9 / 178 | గౌరవ మేయరు గారి నుండి తీసుకున్న ముందస్తు అనుమతికి లోబడి తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుచూ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నుండి నిధులు విడుదల అయిన తరువాత మాత్రమే కాంట్రాక్టరుకు చెల్లింపులు చేయుటకు తీర్మానించడమైనది. |

| | |
|---|---|
| 10 / 179 | గౌరవ మేయరు గారి నుండి తీసుకున్న ముందస్తు అనుమతికి లోబడి తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుచూ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నుండి నిధులు విడుదల అయిన తరువాత మాత్రమే కాంట్రాక్టరుకు చెల్లింపులు చేయుటకు తీర్మానించడమైనది. |
| 11 / 180 | గౌరవ మేయరు గారి నుండి తీసుకున్న ముందస్తు అనుమతికి లోబడి తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుచూ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నుండి నిధులు విడుదల అయిన తరువాత మాత్రమే కాంట్రాక్టరుకు చెల్లింపులు చేయుటకు తీర్మానించడమైనది. |
| 12 / 181 | గౌరవ మేయరు గారి నుండి తీసుకున్న ముందస్తు అనుమతికి లోబడి తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుచూ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నుండి నిధులు విడుదల అయిన తరువాత మాత్రమే కాంట్రాక్టరుకు చెల్లింపులు చేయుటకు తీర్మానించడమైనది. |
| 13 / 182 | గౌరవ మేయరు గారి నుండి తీసుకున్న ముందస్తు అనుమతికి లోబడి తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుచూ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నుండి నిధులు విడుదల అయిన తరువాత మాత్రమే కాంట్రాక్టరుకు చెల్లింపులు చేయుటకు తీర్మానించడమైనది. |
| 14 / 183 | గౌరవ మేయరు గారి నుండి తీసుకున్న ముందస్తు అనుమతికి లోబడి తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుచూ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నుండి నిధులు విడుదల అయిన తరువాత మాత్రమే కాంట్రాక్టరుకు చెల్లింపులు చేయుటకు తీర్మానించడమైనది. |
| 15 / 184 | గౌరవ మేయరు గారి నుండి తీసుకున్న ముందస్తు అనుమతికి లోబడి తీసుకున్న చర్యను ర్యాటిఫై చేయుచూ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నుండి నిధులు విడుదల అయిన తరువాత మాత్రమే కాంట్రాక్టరుకు చెల్లింపులు చేయుటకు తీర్మానించడమైనది. |
| 16 / 185 | ఆమోదించడమైనది. |
| 17 / 186 | ఆమోదించడమైనది. |
| 18 / 187 | ఆమోదించడమైనది. |
| 19 / 188 | ర్యాటిఫై చేయడమైనది. |
| 20 / 189 | ఆమోదించడమైనది. |
| 21 / 190 | ఆమోదించడమైనది. |
| 22 / 191 | వాయిదా వేయడమైనది. |
| 23 / 192 | వాయిదా వేయడమైనది. |
| 24 / 193 | రికార్డు చేయడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

21/10/25
సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

21/10/25

21.10.25

ఎజెండా లోని 24/193 వ అంశమునకు అనుబంధం:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.01-08-2025 నుండి 31-08-2025 వ తేది వరకు జమ ఖర్చు వివరములు ①

| వ. నెం. | వివరములు | 01-08-2025 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-08-2025 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 1,69,08,549 | 16,76,63,768 | 18,45,72,317 | 15,37,21,258 | 3,08,51,059 |
| b | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 30,51,79,621 | 6,74,82,336 | 37,26,61,957 | 2,55,15,765 | 34,71,46,192 |
| 2 | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 0 | 34,23,298 | 34,23,298 | 34,23,298 | 0 |
| 3 | అమృత్ పధకము | 0 | 11,89,94,683 | 11,89,94,683 | 11,89,94,683 | 0 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 5,61,41,050 | 0 | 5,61,41,050 | 0 | 5,61,41,050 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 196,86,87,341 | 0 | 196,86,87,341 | 0 | 196,86,87,341 |
| 6 | **ఇతర ఫండ్స్** | | | | | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,60,993 | 0 | 4,60,993 | 0 | 4,60,993 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 3,72,798 | 0 | 3,72,798 | 0 | 3,72,798 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 14,93,655 | 0 | 14,93,655 | 0 | 14,93,655 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 2,58,371 | 0 | 2,58,371 | 0 | 2,58,371 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 12,65,110 | 0 | 12,65,110 | 0 | 12,65,110 |
| 6 | రే (RAY) | 8,60,591 | 0 | 8,60,591 | 0 | 8,60,591 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,56,723 | 0 | 32,56,723 | 0 | 32,56,723 |
| 8 | రోడ్లు గ్రాంట్ (Road Grant)/ ఎయిర్ పోర్ట్ కారిడార్ బి.పి.ఎస్ ఫండ్స్ | 16,06,651 | 0 | 16,06,651 | 0 | 16,06,651 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గ ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 49,082 | 0 | 49,082 | 0 | 49,082 |
| 10 | లబ్ధిదారుల వాటా (జె.ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 1,24,751 | 0 | 1,24,751 | 0 | 1,24,751 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.01-08-2025 నుండి 31-08-2025 వ తేది వరకు జమ ఖర్చు వివరములు ②

| వ. నెం. | వివరములు | 01-08-2025 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-08-2025 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,42,569 | 0 | 17,42,569 | 0 | 17,42,569 |
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,42,482 | 0 | 2,42,482 | 0 | 2,42,482 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 8,585 | 0 | 8,585 | 0 | 8,585 |
| 15 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 39,34,523 | 0 | 39,34,523 | 0 | 39,34,523 |
| 16 | యం పి ఫండ్స్ (M.P.Grant) | 23,83,807 | 0 | 23,83,807 | 0 | 23,83,807 |
| 17 | సి యస్ ఆర్ ఫండ్స్ (CSR) | 11,65,126 | 0 | 11,65,126 | 0 | 11,65,126 |
| 18 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 13,17,705 | 0 | 13,17,705 | 0 | 13,17,705 |
| 19 | స్వచ్ఛాంద్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 31,881 | 0 | 31,881 | 0 | 31,881 |
| 20 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 12,10,188 | 0 | 12,10,188 | 0 | 12,10,188 |
| 21 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 3,31,732 | 0 | 3,31,732 | 0 | 3,31,732 |
| 22 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 50,60,788 | 0 | 50,60,788 | 0 | 50,60,788 |
| 23 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 24 | దుర్గగుడి అభివృద్ధి నిధులు (దసరా మెయిన్ టెన్స్) | 27,03,143 | 0 | 27,03,143 | 0 | 27,03,143 |

| 01-08-2025 నుండి 31-08-2025 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక | | |
|---|---|---|
| వ.నెం. | జమలు | మొత్తం (రూ.) |
| 1 | పన్నులు | 8,02,93,394 |
| 2 | ఇతర పన్నులు | 8,07,34,201 |
| 3 | ఇతరములు | 7,41,18,509 |
| | **మొత్తం** | **23,51,46,104** |
| | **ఖర్చులు** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 5,50,87,260 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 29,35,739 |
| 3 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు మరియు కో ఆప్టేడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 4,41,200 |
| 4 | జీత భత్యములు | 44,36,741 |
| 5 | ఇ.ఎస్.ఐ చెల్లింపులు | 4,94,350 |
| 6 | జి ఎస్ టి చెల్లింపులు | 39,62,246 |
| 7 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 10,36,585 |
| 8 | వాహనముల అద్దె చెల్లింపులు | 3,11,402 |
| 9 | వాయిస్ సెక్షన్ "సీ" బిల్లులు | 25,93,475 |
| 10 | వెహికల్ డిపో "సీ" బిల్లులు | 22,30,572 |
| 11 | పి. అర్.ఓ. గౌరవ వేతనము | 39,700 |
| 12 | సెక్రటరి సెల్ "సీ" బిల్లులు | 40,000 |
| 13 | లీగల్ సెల్ "సీ" బిల్లులు | 25,000 |
| 14 | ఇంజనీరింగ్ సెక్షన్ "సీ" బిల్లులు | 98,70,450 |
| 15 | ఎస్టేట్ సెక్షన్ "సీ" బిల్లులు | 4,90,941 |
| 16 | పి. అర్.ఓ. సెక్షన్ "సీ" బిల్లులు | 4,26,332 |
| 17 | హార్టికల్చర్ సెక్షన్ "సీ" బిల్లులు | 7,00,579 |
| 18 | అడిషనల్ కమీషనర్ (ప్రాజెక్ట్స్) సెక్షన్ "సీ" బిల్లులు | 3,36,920 |
| 19 | ఎలిమెంటరీ / సెకండరీ స్కూల్ కంటింజెంట్ స్టాఫ్ వేతనములు | 3,24,570 |
| 20 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 20,000 |
| 21 | పెట్రోల్ కొనుగోలు | 10,48,497 |
| 22 | పోస్టల్ చార్జెస్ | 9,000 |
| 23 | టెలిఫోన్ బిల్లులు | 2,62,782 |
| 24 | CPS ఎంప్లాయిస్ షేర్ | 1,09,698 |
| 25 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 1,76,26,443 |
| 26 | లైబ్రరీ సెస్స్ చెల్లింపులు | 50,00,000 |
| 27 | ఎక్స్గ్రేషియా చెల్లింపులు | 4,00,000 |
| 28 | ఎ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ వారికి క్రొత్త స్తంభముల కొరకు చెల్లింపులు | 85,43,373 |
| 29 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 12,87,403 |
| 30 | హడ్కో లోన్ చెల్లింపులు | 2,90,00,000 |
| 31 | ఎస్.బి.ఐ లోన్ చెల్లింపులు | 46,30,000 |
| | **మొత్తము** | **15,37,21,258** |

(4)

| విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. ల ది. 01-08-2025 నుండి 31-08-2025 వరకు పంపబడిన బిల్లుల వివరములు | | |
|---|---|---|
| **వ.నెం.** | **వివరములు** | **మొత్తం (రూ.)** |
| 1 | **కంటిన్యూజెంట్ బిల్లలు చెల్లింపులు** | 2,55,15,765 |
| | **మొత్తము** | **2,55,15,765** |

సం./- ఎస్.ఎన్.చక్రవర్తి,
ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

17/9/25

సెక్రటరీ i/c,
విజయవాడ నగరపాలక సంస్థ.

17/09/25

17.9.25